# వింత కోరిక

కందుకూరి వెంకట మహాలక్ష్మి



నీరజ ఉత్తరం చదివిన మనోహర్ మతిపోయినవాడిలా కూలబడి పోయాడు. కల్లోకూడా ఊహించని విషయం. కట్టుకున్న ఆశాసౌధం కూలిపోయినట్లయింది. కొన్నేళ్ళుగా ఎదురుచూస్తున్న తియ్యటి క్షణాలు దగ్గరపడుతున్న తరుణంలో నీరజ తన్ని గంగలో ముంచేస్తున్నట్లుంది.

మనోహర్ పిన్ని కూతురు రేణుక, నీరజ బి.కాం. కలిసి చదవారు. మనోహర్ పిన్నిగారింట్లో వుండి మెడిసిన్ చదువుకోడం, నీరజని తరుచు రేణుకతో చూడటం తటస్తపడ్డ మనోహర్‌కి నీరజంటే ఇష్టం ఏర్పడింది. ఆమె చక్కదనం, నెమ్మది చూసిన మనోహర్ చదువయ్యాక ఆమెనే వివాహం చేసుకోవాలని నిశ్చయించుకున్నాడు.

బి.కాం. పూర్తికాగానే రేణుక వివాహమయి భర్తతో అమెరికా వెళ్ళిపోయింది. మనోహర్ చదువు పూర్తి అవగానే ఆ ఊళ్ళోనే గవర్నమెంట్ ఆసుపత్రిలో ఉద్యోగం రావడంతో అతనూ చేరాడు.

జీవితంలో స్థిరపడ్డ కొడుక్కి పెళ్ళి చెయ్యాలని మనోహర్ తల్లి తండ్రులు, అతనితో పెళ్ళి ప్రస్తావన తేగానే నీరజ గురించి చెప్పి ఆమెని వివాహం చేసుకోవాలనుకుంటున్నానని చెప్పగానే మధ్యవర్తుల ద్వారా కబురుపంపి పెళ్ళిచూపులు ఏర్పాటు చేయించారు.

చందనపు బొమ్మలా వున్న నీరజని చూడగానే మనోహర్ తల్లి తండ్రులు కూడా ఎట్టి అభ్యంతరం చెప్పకుండా ఆమెని కోడలుగా చేసుకోడానికి ఒప్పుకున్నారు. ఆదర్శభావాలు గల ఆ దంపతులు తమకి కట్నకానుకల పట్టింపు లేదని, ఒక్కగానొక్కబిడ్డ ఆనందమే తమ ఆనందమని చెప్పి ముహుర్తాలు త్వరలో పెట్టించి రాయమని చెప్పి వెళ్ళారు.

మెడిసిన్ పూర్తిచేశాను. ఒక్క చదువే కాకుండా వెనక లక్షలు విలువచేసే ఆస్తి, ఇల్లు వున్నాయి. వేలకి వేలు కట్నాలిస్తామంటూ వచ్చిన సంబంధాలు తిరస్కరించాను. సామాన్యపు కుటుంబంలోని పిల్లయినా తనకి నచ్చితే చేసుకోవాలని, డబ్బుకి ప్రాముఖ్యతనివ్వకూడదని నిశ్చయించుకున్నాను.

# మీ హ్యాండ్ రైటింగ్ ఏం చెబుతోంది?

హ్యాండ్ రైటింగ్ ద్వారా మనిషి మానసిక స్థితిని అంచనా వేయవచ్చు. హ్యాండ్‌రైటింగ్‌ను బట్టి మనిషి ఎలాంటి స్వభావం కలవాడు, అతని ఆలోచనలు ఎలా ఉంటాయనే విషయాన్ని స్పష్టంగా తెలుసుకోవచ్చు. అందుకే కొందరు చేత్తో వ్రాసిన బయోడేటాను పంపమని అడుగుతుంటారు, అంటే వారు మీ హ్యాండ్ రైటింగ్ ద్వారా మీ గురించిన వివరాలను తెలుసుకో గలుగుతారు. అది ఎలాగో తెలుసుకోవాలని మీకు అనిపిస్తే చదివి తెలుసుకోవచ్చు.



✷ మీరు రాసిన పదాలు కుడివైపుకు వంగి ఉంటే మీలోని భావాలను ఎలాంటి సంకోచం లేకుండా ప్రదర్శించే వ్యక్తులుగా ఉంటారు. ఆదే ఎడమవైపుకు వంగి ఉంటే మీలో చెలరేగుతున్న భావాలను బయట పడనివ్వకుండా సమయం వచ్చినప్పుడు మీరేమిటో తెలియచేస్తారు.

✷ పెద్ద పెద్దగా ఉండే అక్షరాలు మీలో అనుకున్నది సాధించాలన్న కాంక్ష చాలా ఎక్కువగా ఉంటుందన్న విషయాన్ని తెలియ చేస్తాయి. చిన్న చిన్న అక్షరాలు రాసే వారు సింపుల్‌గా ఉండి, మంచి వ్యక్తిత్వం కల వ్యక్తులుగా ఉంటారని అర్థం.

✷ గుండ్రటి అక్షరాలు రాసేవారు స్థిరమైన వ్యక్తిత్వం కలవారుగా ఉంటారు. ఒక తీరు తెన్ను లేకుండా ఉండే అక్షరాలు మీలోని బద్ధకాన్ని, ఒక నిశ్చితమైన గమ్యాన్ని లేని వ్యక్తులుగా చూపుతాయి.

✷ ఒత్తిపెట్టి రాసే అక్షరాలు అతని లేదా ఆమెలోని ఉత్సాహాన్ని, శక్తిని తెలుపుతాయి. పైపైన రాసే అక్షరాలు వ్యక్తిలోని ఓటమిని త్వరగా అంగీకరించే వారిగా, అస్సలు కష్టపడటానికి ఇష్టపడని వారన్న విషయాన్ని తెలియ జేస్తాయి.


✷ లైను పైన రాసే అక్షరాలు మీలోని సామర్థ్యాన్ని, ఆలోచనాశక్తిని తెలియ చేస్తాయి. అదే లైను క్రింద రాసే అక్షరాలు అసమర్థతను, నిరాశను తెలుపుతాయి.

- భారతి

చదువుకునే రోజుల్లో కట్నాలు ఇచ్చేవారిని, తీసుకునేవారిని దుయ్యబట్టేవాడిని. తన భావాలని, ఆదర్శాలని ఉపన్యాసాలవరకే పరిమితం చెయ్యకుండా ఆచరణలో పెట్టాలన్నది నా యొక్క పట్టుదల. నీరజ కుటుంబ వివరాలు తెలిసినప్పుడు ఆమె తన భావాలకి తగ్గ కుటుంబంలోని పిల్లని, తన ఆదర్శాన్ని నిలబెట్టుకోగలిగాననీ ఆనందించాను. ఊళ్ళో అందరితోటీ, ముఖ్యంగా తన స్నేహితులతోటి తన పెళ్ళి గురించి గర్వంగా చెప్పుకుని తిరుగుతున్న సమయంలో ఈ ఉత్తరం ఏమిటి?

తల్లి హార్టు పేషంటు. అంతేకాకుండా తల్లితండ్రులు బంధుమిత్రులందరికీ కొడుక్కి పెళ్ళి కుదిరిందని ఉత్తరాలు రాసేశారు. పైగా కోడలికంటూ అప్పుడే చీరలు, నగలు కొనడం ప్రారంభించారు. వారం రోజుల్లో ముహూర్తం పెట్టించి ఉత్తరం రాస్తామని నీరజ తండ్రి చెప్పాడు. ఆ ఉత్తరం కోసం ఎదురుచూస్తున్న టైములో ఈ ఉత్తరం రావడం నెత్తిన పిడుగు పడినట్లయింది. అసలు కారణమేమిటో రాయలేదు. నేను తనకు తగనా? లేక మరెవర్నైనా ప్రేమించిందా? కానీ రేణుక నీరజ గురించి చెప్పిన మాటల్నిబట్టి ఆమెని అలా ఎవ్వరూ ఊహించలేరే! తన చదువు, ధోరణితప్ప మరోజోక్యం లేదని, చాలా భయస్తురాలని, తను తప్ప. వేరే స్నేహితురాళ్ళు కూడా లేరని చెప్పడమే, కాకుండా, పెళ్ళి చూపుల్లో కూడా ఒక్కమాట మాట్లాడటంగానీ, తలెత్తి తనవైపు చూడటంగానీ చెయలేదు. ఆమెలో ఎంతో నెమ్మది, నమ్రతే తనకి కనపడ్డాయి. అలాంటి నీరజ "ఈ పెళ్ళి ఆపుచెయ్యమని, తనకి పెళ్ళంటే యిష్టం లేదని తన తల్లీ తండ్రికీ ఈ విషయం తెలుపవద్దని రాసింది. ఇంతలా సాహసించి ఇలాంటి ఉత్తరం రాసే ధైర్యం ఆమెలో వుందని కల్లో కూడా ఊహించలేదు," అనుకున్నాడు.

అతనికిప్పుడేం చెయ్యాలో తెలీటంలేదు. "తల్లితండ్రులకి విషయం తెలిస్తే ఎంతలా బాధపడతారో తెలుసు. ఇప్పుడీ పెళ్ళి ఆగిపోతే తన కుటుంబం ఎంత అప్రతిష్ఠపాలవుతుంది! అసలు ఎందుకిష్టం లేదు? ఇష్టం లేనప్పుడు పెళ్ళి చూపులదాకా ఎందుకు రానిచ్చింది? ఆమె తల్లితండ్రులు ఆమెనిపెళ్ళి చేసుకోమని నిర్బంధిస్తున్నారా?" ఇలా వినలేని ఆలోచనలతో అతని మెదడంతా తిమ్మిరెక్కిపోతోంది.




ఇటువంటి సమయంలో నిదానంగా ఆలోచించి ఓ నిర్ణయానికి రావాలిగానీ తొందరపడకూడదని నిశ్చయించుకున్న మనోహర్ పేడ్ తీసి నీరజకి ఉత్తరం రాయడం ప్రారంభించాడు.

'ఆదివారం సాయంత్రం అయిదు గంటలకి గాంధీ పార్కుకి రండి. ఏకాంతంగా మీతో చర్చించిన మీదటే నేను నిర్ణయానికి రాగలుగుతాను. అంతవరకు ఏమీ నిశ్చయించుకోలేను. ఇది మీ ఒక్కరి జీవితానికి సంబంధించిన విషయం కాదు. మనిద్దరి జీవితాలకే కాకుండా, మన కుటుంబాల పరువు ప్రతిష్ఠలకి సంబంధించిన ముఖ్యమైన విషయం. పెద్దవాళ్ళ నిర్ణయాలు అయిపోయాయి. మనవి - ముఖ్యంగా మీది కాలేదు. అందుకు మనం ముఖా ముఖీని మాట్లాడుకోడం మంచిది. ఉత్తరాల్లో చర్చించడం మంచిదికాదు. తప్పక వస్తారు కదూ? మెయిన్‌గేట్ వద్ద మీ కోసం ఎదురు చూస్తూ వుంటా.

సదా మీ ప్రేమని కోరే

మనోహర్

అంటూ రాసిన ఉత్తరాన్ని పోస్టుచేసి తేలికైన మనసుతో హాస్టల్‌కొచ్చిన మనోహర్‌కి తండ్రి రాసిన కవరు కనబడింది. "అక్టోబర్

# మీ అమ్మాయి ప్రేమలో పడిందా!



ప్రేమ చాలా పవిత్రమైన భావన. ప్రేమించడం తప్పు కాదు. కానీ అది ప్రేమ లేక ఆకర్షణా అన్న విషయాన్ని తెలుసుకోవడం మాత్రం ముఖ్యం. ఈ రోజుల్లో తల్లిదండ్రులకు యుక్త వయస్సు పిల్లల ప్రేమ పెద్ద సమస్యగా మారింది. వారిది ప్రేమో లేక ఆకర్షణో తెలుసుకోవడానికి తల్లిదండ్రులు ప్రయ త్నించి పిల్లలను సరైన మార్గంలో పెట్టడానికి ప్రయత్నించాలి. తల్లిదండ్రులందరూ పిల్లల ప్రేమ విషయం తెలియగానే చేసే మొదటి పని అదో పెద్ద నేరంగా భావించడమే. ప్రేమను ఎయిడ్స్ వంటి భయంకరమైన వ్యాధిగా తల్లి దండ్రులు అను కుంటూ ఉంటారు. ఇది చాలా తప్పు. ప్రేమించడం నేరమో పాపమో కాదు. పిల్లలు ప్రేమలో పడ్డారని తెలియగానే ఇంట్లో నుంచి బయటకు పంపకుండా కట్టడి చేయడం, ఏదో చేయకూడని పనులు చేసినట్లు వారితో మాట్లాడకుండా ఉండటం మంచి పద్ధతి కాదు. దీనివల్ల పిల్లల్లో తల్లిదండ్రుల పట్ల విముఖత ఏర్పడుతుంది. నిజమైన ప్రేమను వారు తమకు అందించలేదన్న భావనకు పిల్లలు గురి అవుతారు. పిల్లలకు తల్లిదండ్రులు నచ్చచెప్పే ప్రయత్నం చేయాలి. కెరీర్ ప్రేమ కంటే ముఖ్యమని, ఆ తరువాత తమ ఇష్టానుసారం ప్రేమించిన వ్యక్తిని పెళ్ళాడ వచ్చునని అర్థమయ్యే రీతిలో స్నేహ పూర్వకమైన మాటలతో తెలియ జెప్పాలి. అలాగే తమ హద్దులను ఎప్పటికీ మీరకూడదని వారికి వివరించాలి. అందువల్ల వచ్చే కష్ట నష్టాలను తెలుసుకొంటే పిల్లలు తాము ఎలా ఉండాలో తెలుసుకొనగలుగుతారు. పరిస్థితుల ప్రభావం వల్ల మాత్రమే పిల్లలు ఇంట్లో నుండి ప్రేమించిన వ్యక్తితో పారిపోతుంటారు. వారికి తగినంత స్వేచ్ఛను ఇస్తూనే ఓ కంట కనిపెడుతూ ఉండాలి. కెరీర్‌లో నిలదొక్కుకున్న తరువాత ఇద్దరికీ ఇష్టమైతే ఆ బంధాన్ని మూడు ముళ్ళ బంధంగా మార్చడానికి ప్రయత్నిస్తామని హామీ ఇవ్వాలి. అలాగే మీ అమ్మాయి ప్రేమించిన అబ్బాయిని, అతని తల్లిదండ్రులను ఎల్లప్పుడూ కలుసు కుంటూ ఉండాలి. ఇరు కుటుంబాల మధ్య సరైన అవగాహన ఉన్నప్పుడు అమ్మాయి మోసపోయే అవకాశమే ఉండదు. హద్దు మీరకుండా ఉంటే ఏ బంధమైన గాడి తప్పదు. తల్లిదండ్రులకు తెలిస్తే తమను వేరు చేస్తారన్న భావన ప్రేమికుల్లో సహజంగా ఉంటుంది. అది వారి మనసుల నుంచి పోగొట్టి పిల్లల ఆలోచనలను ఎప్పటికప్పుడు తెలుసు కుంటూ ఉంటే యుక్త వయస్సులో అమ్మాయిలు మోసపోకుండా ఉండేలా జాగ్రత్త పడవచ్చు. ఈరోజుల్లో ప్రేమలు, ప్రేమ వివాహాలు సర్వసాధారణం అయిపోయాయి. కాలానికి అనుగుణంగా తల్లిదండ్రులలో కూడా మార్పు రావాలి. తమ ఇష్టానుసారం కాకుండా పిల్లల మనసు తెలుసుకొని ప్రవర్తిస్తే ఇరువురికీ ఎటువంటి సమస్య ఉండదు.

- ఎస్.ఎల్.బి.

పదవ తేదీని ముహూర్తం నిశ్చయించారు. ఆ ముహూర్తం మనకీ కుదిరింది. మువ్వోనెల్లాళ్ళు శలవు పెట్టు. పెళ్ళయ్యాక కొడుకు కోడలు మా దగ్గర కొన్నాళ్ళుండాలన్నది మా కోరిక" అంటూ రాసిన ఉత్తరం చదివి ఓ నిట్టూర్పు విడిచి మంచంమీద వాలాడు మనోహర్. "పెళ్ళికింక పదిరోజులుందన్న మాట" అనుకుంటూ కళ్ళు మూశాడు.

మనోహర్ గాంధీ పార్కుకొచ్చి అరగంట దాటింది. సెకనులు నిమిషాలుగా, నిమిషాలు గంటలుగా మారిపోతున్నాయి. నీరజ రాలేదు. తప్పక వస్తుందనుకున్న మనోహర్‌కి ,నిరాశే ఎదురయింది. ఇంకా వస్తుందేమో! ఏ కారణం చేతన్నా లేటయిందేమో! అనుకుంటూనే రాత్రి పదిగంటలదాకా ఎదురుచూసి, నిరాశ, నిస్పృహలతో తిరిగొచ్చాడు.

మనోహర్ మనసు మనసులో లేదు. ఆలోచనలు బుర్రంతా పరిగెడుతున్నాయి. 'ఈ పెళ్ళి ఎలా ఆపుచెయ్యాలి? నీరజే వచ్చి మాట్లాడి వుంటే కారణం తెలుసుకుని దానికి పరిష్కారం ఆలోచించి వుండేవాడు. కానీ నీరజలా చేసిందేమిటి? పోనీ ఆమె ఇంటికెళ్తే? కలుస్తుందా? ఆమె తల్లితండ్రులడిగితే ఏం చెప్పాలి? పైగా వాళ్ళకి చెప్పొద్దని రాసిందికదా? ఏం చెయ్యాలి?" అంటూ తల చేత్తో పట్టుకుని కూర్చున్నాడు.

ముహూర్తం దగ్గరపడుతోంది. ఏదో దిగులు, భయం మనసంతా ఆవరిస్తోంది. కోరుకున్న పిల్ల భార్య కాబోతోందన్న ఆనందం పోయిందతనికి. కుటుంబ గౌరవం, తల్లి ఆరోగ్యం అతన్ని నోరెత్తనివ్వటం లేదు. నీరజకిది బలవంతం పెళ్ళి. ఈ విషయం నాకూ, తనకే తెలుసు. భగవాన్! నువ్వే ఏదన్నామార్గం వెతికి ఈ పెళ్ళి ఆపు చెయ్యకూడదు! తానొకటి తలిస్తే దైవమొకటి' అన్నట్లు చేశావుకదా!" ఇలా వెర్రి ఆలోచనలతో కాలాన్ని వెచ్చిస్తున్నాడు.

కాలంతోపాటు పెళ్ళి పన్లు చాలా హడావిడిగా, హుషారుగా అవుతున్నాయి.

పెళ్ళివారు తరలి వచ్చారు. స్నాతకం అయింది. ముహూర్తం ఉదయం పది గంటలకి. మనోహర్ యాంత్రికంగా తల్లి, తండ్రులు, పురోహితుడు చెప్పినవి చేస్తున్నాడేగానీ ఉత్సాహంగా ఎవ్వరితో మాట్లాడలేకపోతున్నాడు. స్నేహితులంతా అతని ఆదర్శభావాలని పొగుడుతుంటే నవ్వేసి ఊరుకుంటున్నాడు. తల్లీ తండ్రీ అతనిలో మార్పు గమనించి చాటుగా పిల్చి కారణం అడిగితే ఏమీలేదంటూ తప్పించుకున్నాడు. ఇంతదాకా వచ్చాకా నిండా మునగడమే మేలనిపించింది. ఇంక ఏమిటయితే అది అవనీ అనుకున్నాడు.

గౌరీపూజ అనంతరం నీరజని గంపలో కూర్చోపెట్టి తీసుకొచ్చారు. మేలిమి బంగారు ఛాయ, ఆకుపచ్చ జరీచీర, పచ్చల సెట్టు, పెళ్ళికూతురు ముస్తాబుతో, తలనిండా జాజులు, కనకాంబరాలూ కట్టిన దండతో దేవకన్యలా వుంది. ట్యూబులైట్లు కాంతి ఆమె అందం ముందు వెలవెలబోతోంది. తల దించుకుని కూర్చున్న ఆమె అందం అతన్ని వెక్కిరిస్తున్నట్లని పిస్తోంది. బంధుమిత్రులు మనోహర్ నీరజల జంటనిచూసి ముచ్చటపడి అతని అదృష్టాన్ని కొని యాడటం అతని చెవుల పడి "మొదట్లో నేనూ ఇలాగే అనుకున్నాను" అనుకున్నాడు మనసులో.

సుముహూర్తం సమీపించింది. పురోహితుడు జీలకర్రా, బెల్లం పెట్టించాడు. పెద్దలంతా దీవిస్తూ అక్షింతలు చల్లారు. వారిద్దరి మధ్యా తెర తీశారు. మనోహర్‌ని మంగళసూత్రాలు కట్టమన్నారు.

ఒక్కసారిగా మనోహర్ నీరజవైపు చూశాడు. నీరజ నన్ను పులిగా, తన్ని మేకగా ఊహించుకుంటూ ఉండొచ్చు. సూత్రాలు అనే రెండు ఉచ్చు తాళ్ళతో ఆమెని నా బోనులోకి లాక్కుంటున్నానని అనుకుంటోందా? అయిష్టంగా, నిస్సహాయంగా ఈ మంగళసూత్రాలని కట్టించుకుంటోంది కదా! అని అనుకుంటూనే వణుకుతున్న చేతుల్తో మూడుముళ్ళూ వేశాడు. అంతా మళ్ళీ అక్షింతలు చల్లారు. నీరజని మనోహర్ పక్క కూర్చోపెట్టారు. ఆమె బాగా తల వంచుకుని కూర్చుంది. ఆమెలోని భావాలని చదవాలని చాలా తాపత్రయపడుతున్నాడు. మనోహర్ వైపు చూడటంలేదు. క్షణక్షణానికి అతని బాధ, భయం ఎక్కువవుతోంది. తంతులన్నీ ముగిశాయి.

రాత్రి పది దాటింది. నీరజని శోభనం గదిలోకి దింపి ముత్తయిదులు బైటికొచ్చారు. ఇద్దరూ ఒకరినొకరు చూసుకున్నారు. తెల్లచీర, మల్లె మొగ్గల జడతో నిండు పున్నమి చంద్రుడిలాగుంది నీరజ. కాటుక కళ్ళల్లో భయం, బితుకు కనపడుతున్నాయి.

"నీరజా!" అన్న పిలుపుకి తలెత్తి మనోహర్‌ని చూసింది.

"నీరజా! నిన్నో విషయం అడగనా? నీకీ పెళ్ళి ఇష్టం లేదని ఎందుకురాశావు?

ఆమె మౌనాన్ని భరించలేక మళ్ళీ అతనే "ప్లీజ్ చెప్పు నీరూ! నీకు ఇష్టంలేదని రాసినా నేను చేసుకున్నాను. కారణం చెప్తాను విను" అంటూ తన మనసులో వున్నదంతా చెప్పాడు. "చివరగా నేను నిన్ను కోరేదేమంటే నీకెందుకిష్టం లేదో చెప్తే నేను చెయ్యగలిగిన సహాయం చేస్తాను.

నువ్వెవరినైనా ప్రేమించినా కూడా నిస్సంకోచంగా చెప్పు. నీ త్రోవకి అడ్డురాను. నేను డాక్టర్ని, నా కుటుంబం నవ్వులపాటు కాకుండా ఏదో ఒకవిధంగా అడ్డు తొలుగుతాను. నువ్వానాడు పార్కుకి వచ్చివుంటే ఇవన్నీ చెప్పాలనుకున్నాను. కానీ నాకా అవకాశం ఇవ్వలేదు. కనీసం ఇప్పుడన్నా నీ మనసులోని మాట చెప్పు. ప్లీజ్ నీరజా!" అంటూ ఆమె చేతులు పట్టుకుని బ్రతిమాలుతున్న మనోహర్‌ని చూసి దుఃఖం ఆగక ఏడ్వసాగింది నీరజ.

ఆమె ఏడుపు చూసి గాబరాపడిన మనోహర్ నిస్సహాయుడిలా ఆమెనే చూస్తుండి పోయాడు.

మౌనంగా నిలబడ్డ మనోహర్‌తో "నన్ను క్షమించండీ! నాకసలు పెళ్ళంటేనే ఇష్టంలేదు. అంతే గానీ నేనెవర్నీ ప్రేమించ లేదు. నన్ను నమ్మండీ!" అంటూ ప్రాధేయపడ సాగింది.

"పెళ్ళంటేనే ఇష్టం లేదా? ఎందుకు?!"

"ఒక విషయం చెప్తా వింటారా? మరి మీరు నవ్వకూడదు" అంది అమాయకంగా నీరజ కళ్ళు తుడుచుకుంటూ.

"నవ్వను చెప్పు" అన్నాడు మనోహర్.

"అయితే వినండి" అంటూ రహస్యంగా ఏదో చెప్పింది నీరజ.

"నవ్వబోయిన మనోహర్ నీరజ నవ్వొద్దని చెప్పి విషయం గుర్తొచ్చి నవ్వాపుకుని "ఓస్ ఇంతేనా?" అంటూ ఏదో గుర్తొచ్చి తన సందేహాన్ని తనూ రహస్యంగానే చెప్పగానే, కిలకిలా నవ్వుతూ మళ్ళీ చెవిలో దానికి జవాబు చెప్పింది. "ఓ.కే." అంటూ అతనూ నవ్వాడు.


అంతే వాతావరణం పెద్ద గాలీ వానా తరవాత చల్లని నీరెండ వచ్చినట్లుగా, మనోహరంగా మారిపోయింది. నూతన దంపతులిద్దరూ తేలికైన మనసుతో ఊపిరి పీల్చుకున్నారు.

అత్తవారింట ఆనందంగా గడిపి హనీమూన్‌కి వెళ్ళి వచ్చారు నీరజా మనోహర్‌లు. వారి దాంపత్యం నిత్యకల్యాణం పచ్చతోరణంలా వుంది. కొత్త జంట కొత్త కాపురం పెట్టింది.

"నీరూ! నీవు కోరిన ప్రకారం ఆపరేషన్ చేయించుకున్నాను. కానీ ఒక్కటి అడుగుతాను చెప్పు. ప్రతీ స్త్రీ కూడా తాను తల్లిని కావాలని కోరుకుంటుంది.

మాతృమూర్తి అయ్యే భాగ్యం దైవం మీకిచ్చిన వరం. అలాంటిది నువ్వు పిల్లలొద్దని ఎందుకు కోరుకున్నావు? పైగా మీకు పిల్లలు కావాలంటే పెంచుకుందాం" అన్నావు. అప్పుడు అడిగితే బాధపడతావని అడగలేదు. ఇప్పుడు చెప్తావా?" అంటూ అడిగిన మనోహర్ వైపు చూస్తూ "మా అక్కా, మా వదినా కూడా పెళ్ళయిన ఏడాదికే గర్భవతులయి పురుడు రాక చనిపోయారండీ! అది చూశాక నాకు సైకలాజికల్‌గా భయం పట్టుకుంది.

పెళ్ళి చేసుకుంటే తల్లినికాక మానను. తల్లినయితే మా అక్కా, వదినల్లా అవుతుందేమో! అన్న భయంతో మిమ్మల్ని ఆ కోరిక కోరాను. పిల్లలు కావాలంటే ఆనాథ శరణాలయం నుంచి బిడ్డని తెచ్చి పెంచుకుంటే ఓ అనాథకి ఆశ్రయమిచ్చినట్లూ వుంటుంది, పిల్లలు లేని లోటూ తీరుతుంది. అసలు పెళ్ళిచూపులనాడే మీరింత మంచి మనసుగలవారని, ఇలా వెంటనే నామాట వింటారని తెలిసి వుంటే మా అక్కా,వదినా గుర్తొచ్చి భయం వేసేదేకాదు - మీకీ ఉత్తరం రాసి వుండేదాన్నే కాదు" అంటూ నవ్వుతూ అతన్ని చుట్టుకు పోయిన నీరజని ఆప్యాయంగా దగ్గరకి తీసుకున్న మనోహర్‌కి ఆ రోజే తొలి రాత్రయింది. ✻



## ఇలాగైతేనే బాగుంటాను

*'పార్టీలకు, ఫంక్షన్లకు వచ్చేటప్పుడు కూడా సెక్సీగా కనిపించే డ్రస్సుల్లోనే వస్తున్నావట! ఏమిటి సంగతి?' అని ప్రియాంక చోప్రానడిగితే "పార్టీలకు వెళ్ళేటప్పుడు సాధ్యమయినంత అందంగా కనిపించడానికే ప్రయత్నిస్తారు ఎవరైనా. మరి నేను అందంగా కనిపించడానికి ఎలాంటి డ్రస్ వేసుకుంటే బాగుంటుందో అలాంటివే నేను వేసుకుంటున్నాను. సెక్సీగా కనిపించే డ్రస్సుల్లోనే అందంగా కనిపిస్తాను. తప్పంటారా?" అంటూ తిరిగి ప్రశ్నించింది. ఇంక మనమేం చెబుతాం?*